భారీ ప్రక్షాళన!

మొదటిపేజీ తరువాయి...

పనిచేస్తూ, ఇటీవల సమాచార హక్కు చట్టం కమిషనర్‌గా నియమితుడైన అయోధ్య రెడ్డి స్థానంలో జీ మల్సూర్‌ను నియమించింది. మీడియాతో ఎలాంటి సంబంధంలేని వ్యక్తిని సీపీఆర్వోగా నియమించడం విశేషం. ఏడు జిల్లాల కలెక్టర్లను బదిలీచేసిన ప్రభుత్వం వారి స్థానంలో కొత్త వారిని నియమించింది. వెయిటింగ్‌లో ఉన్న చిట్టెం లక్ష్మి, శివశంకర్ లోతెట్టికి పోస్టింగ్ ఇచ్చింది.

ఐఏఎస్ అధికారి	బదిలీ స్థానం
శంశాంక్ గోయల్	రెసిడెంట్ కమిషనర్, తెలంగాణభవన్, ఢిల్లీ
నవీన్ మిట్టల్	ముఖ్య కార్యదర్శి విద్యుత్తు శాఖ
లోకేశ్‌కుమార్	రెవెన్యూ శాఖ కార్యదర్శి(ఎఫ్ఏసీ), సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్(ఎఫ్ఏసీ)
శ్రీధర్	పీఆర్అండ్ఆర్‌డీ ముఖ్యకార్యదర్శి, (మైన్స్అండ్ జియాలజీ)
జ్యోతి బుద్ధప్రకాశ్	సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి (ప్రణాళిక శాఖ కార్యదర్శి ఎఫ్ఏసీ)
గౌరవ్ ఉప్పల్	కోఆర్డినేషన్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి, తెలంగాణభవన్, ఢిల్లీ
భారతి లక్‌పతినాయక్	తెలంగాణ ఇన్ఫర్మేషన్ కమిషన్ కార్యదర్శి
శివకుమార్‌నాయుడు	కమిషనర్ ఆర్అండ్ఆర్, ఎల్ఏ, ఐ అండ్ సీఏడీ
రాజీవ్‌గాంధీ హనుమంతు	రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ముఖ్య కార్యదర్శి
జీ సృజన	డైరెక్టర్ పీఆర్ అండ్ ఆర్‌డీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ (ఎఫ్ఏసీ)
శివశంకర్ లోతెట్టి	వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ
చిట్టెం లక్ష్మి	జీఏడీ జాయింట్ సెక్రటరీ
వాసం వెంకటేశ్వర్‌రెడ్డి	పీడీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డైరెక్టర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్
వీపీ గౌతమ్	ముఖ్య కార్యదర్శి గృహ నిర్మాణ శాఖ (ఎఫ్ఏసీ)
గౌతమ్ పొట్రు	డైరెక్టర్ సింగరేణి, పీ అండ్ ఏ
కే నిఖిల	మత్స్యశాఖ, డైరెక్టర్, టీజీఐఆర్‌డీ (ఎఫ్ఏసీ)
వల్లూరు క్రాంతి	డైరెక్టర్, టూరిజం కార్పొరేషన్
ఉదయ్‌కుమార్	సీఈవో, ఆరోగ్యశ్రీ ట్రస్ట్
ప్రియాంక ఆల	సెక్రటరీ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్
నిర్మల కాంతివెస్లీ	మానవహక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవో (మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎఫ్ఏసీ)
ముజమ్మిల్ ఖాన్	డైరెక్టర్, సివిల్ సప్లయీస్ జాయింట్ సెక్రటరీ,
నవీన్ నికోలస్	పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, ఎస్‌పీడీ-సమగ్రశిక్ష(ఎఫ్ఏసీ)
చెక్క ప్రియాంక	ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్,
చహత్ బాజ్‌పాయ్	కమిషనర్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్
అశ్విని తనాజీ వకాడే	అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్), కరీంనగర్
ప్రఫుల్ దేశాయ్	కమిషనర్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్
షఫియుల్లా	సెక్రటరీ, మైనార్టీ సంక్షేమ శాఖ
వీఎస్ఎన్‌వీ ప్రసాద్	డైరెక్టర్, అర్బన్ ఫారెస్ట్రీ
నిఖిల్ చక్రవర్తి	డైరెక్టర్, ఇండస్ట్రీస్

కలెక్టర్ల బదిలీ వివరాలు

హరిచందన దాసరి	హైదరాబాద్, కలెక్టర్
వినయ్ కృష్ణారెడ్డి	నిజామాబాద్, కలెక్టర్
కే హైమావతి	సిద్దిపేట, కలెక్టర్
ప్రావీణ్య	సంగారెడ్డి, కలెక్టర్
మిక్కిలినేని మనుచౌదరి	మేడ్చల్-మల్కాజిగిరి, కలెక్టర్
స్నేహ శబరీశ్	హనుమకొండ, కలెక్టర్
అనుదీప్ దురిశెట్టి	ఖమ్మం, కలెక్టర్

నాన్ క్యాడర్ బదిలీలు

జే శంకరయ్య
ఎండీ, ఆయిల్‌ఫెడ్

శ్రీకాంత్ బాబు
డైరెక్టర్, ఆయుష్(ఎఫ్ఏసీ)

పవన్‌కుమార్
ఈడీ, టీజీఐఐసీ

జీ మల్సూర్
సీపీఆర్వో(కాంట్రాక్టు)

నలుపు రంగు డీపీతో ఎయిరిండియా సంతాపం

న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌లో తమ విమానం కూలిన కొద్ది సేపటికే ఎయిరిండియా తన అన్ని సామాజిక మాధ్యమ ఖాతాల ప్రొఫైల్ డీపీని నలుపు రంగులోకి మార్చి ప్రమాద ఘటనపై సంతాపం తెలిపింది. ఎక్స్‌లో ప్రమాదానికి సంబంధించి తొలుత ఒక పోస్ట్ చేస్తూ..'అహ్మదాబాద్-లండన్ ఫ్లైట్ ఏఐ171 ఇవాళ ప్రమాదానికి గురైంది. ఈ సమయంలో వీలైనంత త్వరగా మేం మీకు మరిన్ని వివరాలు తెలియజేస్తాం' అని పేర్కొంది. ఇన్‌స్టాగ్రామ్‌లోనూ ఇదే సందేశాన్ని ఉంచింది. విమాన ప్రమాద నేపథ్యంలో ఎయిరిండియా తన ఎక్స్ ఖాతా ప్రొఫైల్, కవర్ ఫొటో రెండింటినీ నలుపు రంగులోకి మార్చింది.

సివిల్ దవాఖానకు 265 మృతదేహాలు

అహ్మదాబాద్ : విమాన ప్రమాదం నేపథ్యంలో సిటీ సివిల్ దవాఖానకు 265 మృతదేహాలు చేరుకున్నట్లు తమకు సమాచారం అందిందని డిప్యూటీ పోలీస్ కమిషనర్ కనన్ దేశాయ్ మీడియాకు చెప్పారు. అయితే, విమాన ప్రమాద మృతుల సంఖ్యను అధికారికంగా ప్రకటించవలసి ఉంది. మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు, గుర్తింపు పూర్తయిన తర్వాత అధికారులు ఈ వివరాలను ప్రకటిస్తారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.

సింగర్ మంగ్లీని ఇరికించే కుట్ర

- లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్‌నాయక్

హైదరాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ): గిరిజన మహిళ సింగర్ మంగ్లీని కావాలని కేసులో ఇరికించే కుట్ర జరుగుతున్నదని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడావత్ రాంబల్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన మహిళంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకంత చిన్నచూపు అని..? అని ప్రశ్నించారు. మహిళలున్న గదుల్లోకి వెళ్లి పోలీసులు వీడియోలు తీయడమే కాకుండా.. వాటిని బహిర్గతం చేయడం చట్టవిరుద్ధమని మండిపడ్డారు. తక్షణమే బర్త్‌డే పార్టీలో పోలీసులు తీసిన వీడియోలను డిలీట్ చేయాలని డిమాండ్ చేశారు. 50మంది ఆత్మీయులతో బర్త్‌డే వేడుకలు జరుపుకుంటున్న కార్యక్రమాన్ని వీడియోలు తీసి బహిర్గతం చేయడం సరికాదని అన్నారు. బడాబాబులు నిర్వహించే రేవ్ పార్టీలను పట్టించుకోని పోలీసులు.. గిరిజన మహిళ నిర్వహించే చిన్న బర్త్‌డే పార్టీపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీలో ఎవరికో ఒకరికి గంజాయి పాజిటివ్ వస్తే.. దాన్ని మంగ్లీకి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని.. దీనిని గిరిజనులందరూ ఖండించాలని ఆయన కోరారు.

పాలన చేతగాకే తప్పుడు ప్రచారం: మేడే రాజీవ్

హైదరాబాద్ జూన్ 12 (నమస్తేతెలంగాణ): పాలన చేతగాకే కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్‌విద్యాసాగర్ విమర్శించారు. సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో తాను కూడా పాల్గొన్నట్టుగా సోషల్‌మీడియాలో దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఈ మేరకు ఫేక్ ఫొటోలు సృష్టించి ప్రచారం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం ఇంతగా దిగజారడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు.

తుపాకి గురిపెట్టి దోపిడీ

మొదటిపేజీ తరువాయి...

యజమాని, పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గతంలోనూ ఇదే దుకాణంలో దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. అప్పుడు రూ.10లక్షల విలువైన వివిధ సామగ్రి, సిగరెట్ డబ్బాలు, డీసీఎం వాహనం ఎత్తుకెళ్లారు. ఇప్పుడు మళ్లీ ఇదే దుకాణాన్ని దుండగులు లక్ష్యంగా చేసుకుని చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న లక్ష్మీ కిరాణా, జనరల్ స్టోర్‌ను మోటూరి సాయిబాబా, రజిత దంపతులు నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి రూ.5లక్షల నగదు, సెల్‌ఫోన్‌ను బ్యాగులో పెట్టుకుని సమీపంలోని ఇంటికి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. స్కూటీపై వచ్చిన ఇద్దరు ఆగంతకులలో ఒక్కడు షాపు యజమాని సాయిబాబా వద్దకు వెళ్లి గన్ చూపిస్తూ బెదిరించి, బ్యాగును లాక్కొని వెళ్లాడు. షాపులో పనిచేసే పర్వేజ్ అనే యువకుడు దుండగులను అడ్డుకునేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయింది. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.. కేసును దర్యాప్తు చేస్తున్నారు. కొంపల్లి ప్రాంతంలో ఇటీవల వరుస దొంగతనాలు, నేరాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇదే కిరాణాషాపు సమీపంలో ఇటీవల ఓ హత్య కూడా జరిగిందని చెప్తున్నారు. చీకటి పడితే బయటకు వెళ్లాలంటేనే భయమేస్తున్నదని, పోలీసుల నిఘా, పహారా పెంచాలని కోరుతున్నారు.

రైలుబోగిలో శిశువు జననం

అంబులెన్స్‌లోకి తల్లి, శిశువును తీసుకెళ్తున్న సిబ్బంది

బాసర, జూన్ 12 : నిర్మల్ జిల్లా బాసర రైల్వే స్టేషన్ వద్ద గురువారం రైలులోని బోగిలో ఒక మహిళ పండండి మగబిడ్డకు జన్మనిచ్చింది. వివరాల ప్రకారం.. మహారాష్ట్ర ధర్మాబాద్ మండలం కర్కెళ్లికి చెందిన గర్భిణి నాగేశ్వరి(32) నిజామాబాద్‌లో చికిత్స తీసుకుని తమ గ్రామానికి వెళ్లేందుకు కాచిగూడ-నాగర్‌సోల్ రైలు ఎక్కింది. బాసర వద్ద పురిటి నొప్పులు రావడంతో అప్రమత్తమైన కుటుంబసభ్యులు రైల్వే పోలీస్ సురేశ్, స్టేషన్ మేనేజర్ రవీందర్‌కు సమాచారం అందించారు. అప్పటికే మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనివ్వగా.. వారిని అంబులెన్స్‌లో భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని అంబులెన్సు పైలట్ నవీన్ తెలిపారు.

సన్నకారు రైతుల కోసం కొత్త వ్యూహాలు

హైదరాబాద్, జూన్ 12 (నమస్తేతెలంగాణ): రాష్ట్రంలోని సన్న, చిన్నకారు రైతుల ప్రయోజనాల కోసం తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త వ్యూహాలను రూపొందించాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోదండరాం, పాత్రికేయుడు పాశం యాదగిరి, మాజీ ఐఏఎస్ వీ నాగిరెడ్డి, వీసీ అల్దాస్ జానయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన ఎన్నో విత్తనాలు దేశవ్యాప్తంగా ఆదరణ పొందుతున్నాయని, చిన్న, సన్నకారు రైతులపై వ్యవసాయ విశ్వవిద్యాలయం దృష్టి సారించాలని సూచించారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల

శ్రీకృష్ణ 70 ఎంఎం ఏ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
PVR సెంట్రల్‌మాల్-పంజాగుట్ట 2.10PM | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.10PM | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.30PM
PVR నెక్సస్ మాల్-కూకట్‌పల్లి 2.30PM | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 2.30PM | ఎం.జె.ఆర్-నారపల్లి 1.40PM
PVR పివిఆర్-మూసారంబాగ్ 5.25PM | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 2.20PM | సినిమార్ట్ - ఆర్.సి.పురం 7.30PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 4.50PM | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.50PM | జెపి ఏ/సి - చందానగర్ 4.30PM
నటరాజ్-సంగారెడ్డి, ఏబిఆర్ సినిమాస్-కరీంనగర్, వసుంధర-భువనగిరి, శ్రీనివాస-జగిత్యాల, లక్ష్మీ-మెట్‌పల్లి, కిన్నెర-కోరుట్ల, వెంకటేశ్వర-మంచిర్యాల, రామకృష్ణ-ఎల్లారెడ్డిపేట, తిరుమల-గజ్వేల్, మురళి-జమ్మికుంట, సాయి డీలక్స్-నర్సపూర్, వినయంభ-ముక్తపాడు, రమేష్-పసర, తిరుమల-పాలకుర్తి, అచ్చిరెడ్డి-హాలియా, వెంకటరమణ-జడ్చర్ల, వెంకటేశ్వర-భాన్సువాడ, తిరుమల-ములుగు. సంప్రదించండి: 9849703118

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00 PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ -కాచిగూడ 70-11.15 AM | ఏషియన్ సూపర్ - బాలాపూర్ 11.00,2.15,6.00,9.15PM | శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘట్ 11.00,2.15,6.30,9.30
భ్రమరాంబ - కూకట్‌పల్లి 7.45,11.30,2.45, 6.30,9.45PM | బిఆర్ హైటెక్-మాదాపూర్ 11.00,2.15,6.00,9.15 | తాళ్కూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
మల్లికార్జున 70-కూకట్‌పల్లి 8.00 AM | రంగ ఏ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00PM | స్వప్న 70ఎంఎం- కాటెదాన్ 11.00,2.00,6.00,9.00
అర్జున్ 70 - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30, 9.30 | సుష్మ 70-వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15 | ముకుంద్ 70ఎంఎం- మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ-మియాపూర్ 11.00,2.00,6.00, 9.00 | విజేత 70-బోరబండ 11.00,2.00,6.00,9.00 | గణేష్ 70ఎంఎం- శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
కోణార్క్ 70- దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30, 6.00,9.15PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.30, 1.35, 4.35, 7.35, 10.35 | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 12.30 PM | ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.00,6.00,9.00
ఏఏఏ ఏ/సి - అమీర్‌పేట్ 10.40,1.30, 4.20,7.10,10.00 | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,1.35,4.40,7.40,10.35 | టివోలి - సికింద్రాబాద్
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15 AM | ఎం.జె.ఆర్ - నారపల్లి | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
ASIAN సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.30,7.40,10.35 | GPR జిపిఆర్-కూకట్‌పల్లి-10.00, 4.30PM | జెపి ఏ/సి - చందానగర్ 10.25,1.20,4.15,7.20,10.20
AMR ఎఎంఆర్ - మౌలాలి | సినీప్లానెట్ ఏ/సి - కొంపల్లి 10.20,1.15,4.15,7.25,10.25 | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,4.35,7.30,10.35
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.45, 1.50, 4.20 PM | లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట్ 11.30,2.40,6.30,9.40 | ASIAN ఎంక్యూబ్-అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.35
MOVIETIME ప్లాటినమ్-గచ్చిబౌలి-11.00AM | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.15,9.30
సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 11.30 AM, 2.30 PM | ఏషియన్ జ్యోతి -ఆర్.సి.పురం 11.00,2.00,6.00, 9.00 | శ్రీరమణ 70-అంబర్‌పేట్ 11.00,2.00,6.00, 9.00
శ్రీసాయిరాం-మల్కాజిగిరి 8.00 AM | ఏషియన్ స్వప్న -కాటేదాన్ 11.15,2.15,6.00, 9.00 | అలంకార్ 70- లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30 | గణేష్ 70ఎంఎం-శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 | వివిఎస్ శ్రీదేవి -చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
SVC శివశక్తి 70- కాప్రా 11.30,2.30,6.30,9.30 | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00 | గోకుల్ ఏ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.15,2.30,6.15,9.30 | వైజయంతి- నాచారం 11.00,2.00,6.00,9.00 | శ్రీలక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30,2.30,6.30,9.30
SVC యాదగిరి-సంతోష్‌నగర్-11.30,2.30 | విమల్ -70-బాలానగర్-8.00AM

వరంగల్ జిల్లా: జెమిని కాంప్లెక్స్ - వరంగల్, రాధిక - వరంగల్, ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ, ఏషియన్ అశోక - హన్మకొండ, దేవి - జనగాం, ఏషియన్ - ముకుంద్, రామకృష్ణ - తొర్రూర్
ఖమ్మం జిల్లా: సాయిరాం - ఖమ్మం, ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం, మహేశ్వరి - కొత్తగూడెం, బాలాజి - సత్తుపల్లి
కరీంనగర్ జిల్లా: ఏషియన్ ముక్తా శ్రీనివాస - కరీంనగర్, ఏబిఆర్ సినిమాస్ - కరీంనగర్, ఊర్వశి - గోదావరిఖని, నటరాజ్ - సిరిసిల్లా, శ్రీరామ - జగిత్యాల, సాయి కృష్ణ - మెట్‌పల్లి, మురళి డీలక్స్ - జమ్మికుంట
నిజామాబాద్ జిల్లా: దేవి - నిజామాబాద్, ప్రియ డీలక్స్ - కామారెడ్డి, పివిఆర్ జెఆర్ సినిమాస్ - ఆర్మూర్
మహబూబ్‌నగర్ జిల్లా: ఏవిడి తిరుమల - మహబూబ్‌నగర్, వెంకటేశ్వర - మహబూబ్‌నగర్, రామకృష్ణ - షాద్‌నగర్, వెంకటేశ్వర - వనపర్తి, ఎస్‌విసి మల్టీప్లెక్స్ - గద్వాల్
నల్గొండ జిల్లా: తిరుమల - నల్గొండ, రాఘవ - మిర్యాలగూడ, విష్ణురాం - కోదాడ, శ్రీనివాస - కోదాడ, జిహెచ్ఆర్ మల్టీప్లెక్స్ - కోదాడ, ఏషియన్ తిరుమల - సూర్యాపేట, నవ్య - సూర్యాపేట, రామకృష్ణ - నకిరేకల్, మనోజ్ - దేవరకొండ
ఆదిలాబాద్ జిల్లా: నటరాజ్ - ఆదిలాబాద్, ఎస్‌విసి గోల్డ్ - మంచిర్యాల, శ్రీనివాస - మంచిర్యాల, తిరుమల - నిర్మల్, రామకృష్ణ - బెల్లంపల్లి
మెదక్ జిల్లా: ఏషియన్ సాయిదత్తా - మెదక్, వెంకటేశ్వర - సిద్దిపేట, మహేశ్వరి - జహీరాబాద్, మహేశ్వరి - సదాశివపేట, సితార - సంగారెడ్డి
రంగారెడ్డి జిల్లా: తిరుమల - తాండూర్, శైలజ - వికారాబాద్
రాయిచూర్ జిల్లా: మిరాజ్ సినిమాస్ - రాయిచూర్

'జనంసాక్షి ఎడిటర్‌పై కేసు ఎత్తివేయాలి'

హైదరాబాద్ జూన్ 12 (నమస్తే తెలంగాణ): గద్వాల జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై జనంసాక్షి పత్రికలో వరుస కథనాలు ప్రచురించిన జనంసాక్షి ఎడిటర్ రెహమాన్‌పై ప్రభుత్వ ప్రోద్బలంతో కేసు నమోదు చేయడం దారుణమని టీయూడబ్ల్యూజే నాయకులు ఖండించారు. కేసును వెంటనే ఎత్తేయాలని గురువారం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ నేతృత్వంలో నాయకులు అదనపు డీజీపీ మహేశ్ భగవత్, మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణను కలిసి వినతిపత్రాలు అందజేశారు. టీయూడబ్ల్యూజే బృందంలో యూనియన్ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజేశ్వరి, హెచ్‌యూజే అధ్యక్షుడు శిగా శంకర్‌గౌడ్ ఉన్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఏడీజీపీ, ఐజీ హామీ ఇచ్చారని టీయూడబ్ల్యూజే నాయకులు వెల్లడించారు.

గురుకులాల్లో ఖాళీ పోస్టులను భర్తీచేయాలి

- సంక్షేమభవన్ ముట్టడికి ఏఐఎస్ఎఫ్ యత్నం

హైదరాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) డిమాండ్ చేసింది. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ భవన్‌ముట్టడికి ర్యాలీగా వచ్చిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గేట్ ఎదుట నాయకులు ధర్నా చేయగా, పోలీసులు అరెస్ట్ చేసి మాసబ్‌ట్యాంక్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్రం లో గురుకులాలను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రచేస్తోందని ఆరోపించారు. 12 ఎస్సీ గురుకులాలను మూసివేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. విద్యార్థులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి విద్యార్థులకు చెప్పాలని కోరారు. గురుకులాల్లో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

సిరిసిల్లలో కక్షసాధింపు చర్యలు?

- సింగిల్ విండో చైర్మన్ రేకుల షెడ్డు కూల్చివేత
- హైకోర్టు స్టేను పట్టించుకోని అధికారులు

రాజన్న సిరిసిల్ల జిల్లా మండెపల్లి శివారులో రెవెన్యూ అధికారులు కూల్చేసిన రేకుల షెడ్డు

సిరిసిల్ల రూరల్, జూన్ 12 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. కలెక్టర్ ఆదేశాలతో గురువారం సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్‌కు చెందిన రేకుల షెడ్డును కూల్చేశారు. ఈ స్థలంపై హైకోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ పట్టించుకోకుండా తహసీల్దార్ జయంత్‌కుమార్ ఎక్స్‌కవేటర్‌తో కూల్చేయడం చర్చనీయాంశమైంది. తంగళ్లపల్లి మండలం మండెపల్లికి చెందిన విండో చైర్మన్ దేవదాస్‌గౌడ్ అదే గ్రామంలో సర్వే నెం.374లో 3.25 ఎకరాలు ప్రభుత్వ భూమిని సాదాబైనామా ద్వారా కొనుగోలు చేసుకుని, పీవోటీ యాక్ట్ ప్రకారం తనపేరిట పట్టాచేసుకున్నాడు. అదే స్థలంలో రేకులషెడ్డును గ్రామపంచాయతీ అనుమతితో నిర్మించుకున్నారు. ప్రభుత్వభూమిని కబ్జా చేశారంటూ జనవరిలో దేవదాస్‌పై కేసునమోదుచేసి, జైలుకు పంపిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ఆ భూమిని ఆన్‌లైన్‌లోంచి తొలగించడం గమనార్హం. బెయిలుపై వచ్చిన దేవదాస్ గౌడ్ హైకోర్టును ఆశ్రయించగా స్టేఆర్డర్ ఇచ్చింది. స్టేఆర్డర్ ఈ నెల 26 వరకు ఉన్నప్పటికీ ఎలాంటి నోటీస్‌లు ఇవ్వకుండా గురువారం తహసీల్దార్ జయంత్‌కుమార్, సిబ్బందితో కలిసి రేకులషెడ్డును తొలగించారు. కోర్టు ఆర్డర్‌ను ధిక్కరించి, తన షెడ్డును కూల్చేయడంపై న్యాయపోరాటం చేస్తామని దేవదాస్‌గౌడ్ పేర్కొన్నారు.

స్టే ఆర్డర్‌తో సంబంధం లేదు

కలెక్టర్ ఆదేశాలతో ఆరునెలల కిందటే భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని, బండి దేవదాస్‌పై కేసు నమోదుచేశాం. షెడ్డును తొలగించాలని సూచించాం. రెండు రోజుల క్రితం జరిగిన రెవెన్యూసదస్సులో గ్రామస్థులు సైతం ప్రభుత్వ భూమిలో షెడ్డు తొలగించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రేకులషెడ్డును తొలగించాం. హైకోర్టు స్టే ఆర్డర్‌కు దీనికి సంబంధం లేదు. అవసరమయితే రిమార్క్ రాసి పంపుతాం.

- జయంత్‌కుమార్, తహసీల్దార్, తంగళ్లపల్లి

స్కూల్ బస్సును తనిఖీ చేస్తున్న ఆర్టీఏ అధికారులు

ఫిట్'లెస్' బస్సులపై 93 కేసులు

- స్కూల్ బస్‌ల తనిఖీలు ముమ్మరం చేసిన ఆర్టీఏ అధికారులు
- హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎక్కువ కేసులు నమోదు
- రూల్స్ పాటించని స్కూళ్ల గుర్తింపు రద్దు చేస్తాం: విద్యాశాఖ

హైదరాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ): తెలంగాణ వ్యాప్తంగా వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో ఆర్టీఏ అధికారులు స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తనిఖీలు చేపట్టిన అధికారులు.. 17 జిల్లాల్లో 93 కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌లో అత్యధికంగా 31, రంగారెడ్డి జిల్లాలో 19, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 7 కేసులు నమోదు చేశామని రవాణాశాఖ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. గురువారం రోడ్డుపై కనిపించిన ప్రతీ స్కూల్ బస్‌ను తనిఖీ చేశామని, ఆర్‌సీ, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ వంటి సర్టిఫికెట్లను పరిశీలించినట్టు చెప్పారు. హ్యాండ్ బ్రేక్, అగ్నిమాపక పరికరాలు, మెడికల్ కిట్‌లను కూడా చెక్ చేసినట్టు వెల్లడించారు. 60 ఏండ్లు పైబడిన డ్రైవర్లను నియమించుకోవద్దని పాఠశాలల యాజమాన్యాలకు సూచించారు. పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేశారు. సుమారు 5వేలకు పైగా బస్సులు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాల్సి ఉందని, రవాణాశాఖ అధికారులు చెప్తున్నారు. ఫిట్‌నెస్‌లేని బస్సులు నడుపుతున్న స్కూళ్ల గుర్తింపును కూడా రద్దు చేస్తామని విద్యాశాఖ అధికారులు హెచ్చరించారు.

చాపకింద నీరులా కరోనా కేసులు

రాష్ట్రంలో 12 కొవిడ్ కేసులు నమోదు

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 12 (నమస్తే తెలంగాణ): కరోనా కేసులు మరోసారి చాపకింద నీరులా పెరుగుతున్నాయి. ఉత్తరాదితోపాటు దక్షిణాన కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీలో కూడా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీనికితోడు అక్కడక్కడా మరణాలు సైతం నమోదు కావటం ఆందోళన కలిగిస్తున్నది. పొరుగు రాష్ర్టాల నుంచి తెలంగాణకు వైరస్ విస్తరించే ముప్పు లేకపోలేదన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 7,154 కేసులు నమోదయ్యాయి. కేరళలో 2,165, ఢిల్లీలో 731, మహారాష్ట్రలో 615, కర్ణాటకలో 467, గుజరాత్‌లో 1,281, తమిళనాడులో 231, ఏపీలో 103, తెలంగాణలో 12 కేసులు నమోదైనట్టు తెలుస్తున్నది.

అప్రమత్తంగా ఉండాల్సిందే

ఎలాంటి వైరసైనా నిర్లక్ష్యం చేస్తే సమస్య తీవ్రమవుతుంది. కరోనా కూడా అంతే. ప్రస్తుతం విస్తరిస్తున్న వైరస్ వల్ల పెద్ద ప్రమాదం ఏమీ లేదు. కానీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్రంలో అక్కడక్కడా కేసులు నమోదువున్నప్పటికీ వాటిల్లో తీవ్రత మాత్రం కనిపించడం లేదు. ప్రస్తుతం విస్తరిస్తున్న వైరస్ వేరియంట్‌లో వ్యాప్తి రేటు అధికంగా ఉండవచ్చు కానీ దానికి తీవ్ర ప్రభావం చూపే స్వభావం మాత్రం లేదు. స్వల్ప లక్షణాలే ఉండటం వల్ల హాస్పిటల్ అడ్మిషన్స్ ఉండే అవకాశం లేదు. అందుకని ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావల్సిన అవసరం లేదు కాని అప్రమత్తంగా మాత్రం ఉండాల్సిన అవశ్యకత ఉంది.

- డాక్టర్ రవీందర్‌నాయక్, ప్రజా వైద్యం డైరెక్టర్

85 ఏళ్ల వృద్ధురాలిపై లైంగికదాడి

పరారీలో యువకుడు.. యాచారంలో దారుణం

యాచారం, జూన్ 12: రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో 85 ఏళ్ల వృద్ధురాలిపై ఓ దుండగుడు లైంగికదాడిచేసిన ఘటన కలకలం రేపింది. సీఐ నందీశ్వర్‌రెడ్డి కథనం ప్రకారం.. మంతన్‌గౌరెల్లిలో 85 ఏళ్ల వృద్ధురాలు తన ఇంటిలో ఒంటరిగా నిద్రిస్తుండగా బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగుడు ఇంట్లోకి ప్రవేశించి మద్యం మత్తులో ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. వృద్ధురాలు తీవ్రంగా ప్రతిఘటించించగా దుండగుడు పరారయ్యాడు. గురువారం ఉదయం ఇరుగు పొరుగువారు గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. సీఐ నందీశ్వర్‌రెడ్డి, ఎస్సై మధు చేరుకుని ఘటనపై ఆరా తీశారు. పోలీసులు, స్థానికులు వృద్ధురాలిని వనస్థలిపురం ఏరియా దవాఖానకు తరలించారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు గ్రామాన్ని సందర్శించి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితుడికి 25 సంవత్సరాలు ఉంటాయని అతడిని చూస్తే గుర్తుపడుతానని బాధితురాలు చెప్పినట్టు పోలీసులు పేర్కొన్నారు.

కృష్ణంరాజుకు 14 రోజుల రిమాండ్

హైదరాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ): ఏపీ రాజధాని అమరావతిపై వ్యాఖ్యల కేసులో జర్నలిస్టు వీవీఆర్ కృష్ణంరాజుకు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కృష్ణంరాజును బుధవారం విశాఖలో అరెస్ట్ చేసిన తుళ్లూరు పోలీసులు అతడిని గురువారం మంగళగిరి కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి ఆయనకు ఈ నెల 26 వరకు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను గుంటూరు జైలుకు తరలించారు. ఇదే కేసులో ఇప్పటికే ప్రముఖ జర్నలిస్టు, సాక్షి చానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.



సుదర్శన్ 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00, 2.15, 6.00, 9.15
లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట్ 11.15, 2.40, 6.20, PM | ఎఎంఆర్ - మౌలాలి 4.00 PM
ఎఎంబి - గచ్చిబౌలి 12.55, 7.05 PM | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 5.15 PM
ఏఏఏ ఏ/సి - అమీర్‌పేట్ 6.55, 10.15 PM | టిఎన్ఆర్ - కొంపల్లి 4.25 PM